www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 6 సెప్టెంబర్ 2023
5
చిత్తూరు

ఈనెల 15లోపు పంట నమోదు చేసుకోండి

ప్రజాశక్తి- నగరి : ఖరీఫ్ 2023 సంబంధించి ఈనెల 15వ తేదీ లోపు పంట నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి రాఘవేంద్ర యాదవ్ రైతులకు సూచించారు. మంగళవారం మండల, మున్సిపల్ ప్రాంతాల్లో ఆయన పంట నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. పంట సాగుచేస్తున్న రైతుల వద్దకే వెళ్లి ఈ క్రాప్ బుకింగ్ చేశారు. ఆయన మాట్లాడుతూ రైతు భరోసా సిబ్బంది ఈ-పంట నమోదు చేయడం జరుగుతుందన్నారు. రైతులందరు తప్పనిసరిగా ఈ నెల 15వ తేది లోపు మీ పంటను రైతు భరోసా కేంద్రాల్లో సిబ్బందిని కలిసి పంట నమోదు చేసుకోవాలన్నారు. పంట నమోదు చేసుకున్నవారు మాత్రమే ప్రభుత్వం ద్వారా అందించే పథకాలకు అర్హులవుతారు. 2746 ఎకరాలు భూమి ఉండగా సాగుభూమి 1593గా గుర్తించామని ఈ భూముల్లో ఇప్పటి వరకు 1130 ఎకరాలు మాత్రమే నమోదు చేయడం జరిగిందన్నారు.

కలెక్టరేట్ వద్ద వీవోఏల ధర్నా

మూడేళ్ల కాలపరిమితి రద్దు చేయాలి
జిల్లా గౌరవాధ్యక్షులు వాడ గంగరాజు డిమాండ్

ధర్నాలో మాట్లాడుతున్న గౌరవాధ్యక్షులు వాడ గంగరాజు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: రాష్ట్ర వ్యాప్తంగా వీవోఏల సమస్యలపై కలెక్టరేట్ వద్ద ధర్నాలో భాగంగా మంగళవారం చిత్తూరు కలెక్టర్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. ఈసందర్భంగా జిల్లా యూనియన్ గౌరవాధ్యక్షులు వాడ గంగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వీఓవోలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేయడం దుర్మార్గమని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మూడో సంవత్సరాల కాలపరిమితి పెట్టడం దుర్మార్గమన్నారు. నిత్యావసర వస్తువులను సంఘ సభ్యులకు అమ్మే ప్రయత్నం చేయడంలో టార్గెట్స్ పెట్టి మానసికంగా ఇబ్బందులకు గురిచేయడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా గతంలో చేసిన పోరాటాల ఫలితంగా వేతనం కొంతవరకు పెంచినప్పటికి హామీ ఇచ్చిన ప్రకారం అమలు చేయలేదని వెంటనే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంకనీస వేతనం రూ.26వవేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ రూ.10లక్షలు ఇవ్వాలని, రాజకీయ వేధింపులు మానుకోవాలని, జెండర్ విధానాన్ని రద్దు చేయాలని, సంఘాల మెర్జింగ్ ఆపాలని కోరారు. జిల్లాలో అనేక మండలాల్లో ఏపీఎంలు విఓఏలపై ఉద్దేశ పూర్వకంగా ఇబ్బందులు పెడుతున్నారని ఇలాంటివి మానుకోకపోతే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర వస్తువుల ధరలు ఇష్టారాజ్యంగా పెంచుతున్నా దానికి తగ్గట్టు వేతనాలు పెంచకపోవడం ఏమిటి ప్రశ్నించారు. 15 సంఘాలలోపు ఉన్న సంఘాలకు వేతనాలు వెంటనే ఇవ్వాలని, గతంలో బకాయి ఉన్న వారికి వెంటనే వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న విఓఏ సమస్యల ప్రభుత్వం వెంటనే స్పందించాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు ఉధతం చేస్తామని హెచ్చరించారు. ధర్నాకు సంఘం జిల్లా అధ్యక్షులు జేను రాజశేఖర్ అధ్యక్షత వహించగా ప్రధాన కార్యదర్శి నాగరాజు, జిల్లా నాయకులు శ్రీధర్, శేషాద్రి, మునస్వామి, మంగమ్మ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శాఖల వారీగా నివేదికలు సిద్ధం చేయండి

ఇన్‌చార్జి కలెక్టర్ శ్రీనివాసులు

ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలపై సమీక్షిస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం సుస్థిర అభివద్ధి లక్ష్యాల సాధనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని, జిల్లాకు సంబంధించి వివిధ శాఖలు ఈ లక్ష్యాల సాధనకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని ఇందుకు సంబంధించిన నివేదికలను సిద్ధం చేయాలని ఇంచార్జ్ కలెక్టర్ పి.శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం ఇంచార్జ్ కలెక్టర్ సుస్థిర అభివద్ధి లక్ష్యాల సాధనకు సంబంధించి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని ఇందులో భాగంగా ఉన్నత స్థాయిలో ఈ అంశాలకు సంబంధించి సమీక్షలు నిర్వహించడం జరుగుతున్నదని ఇంతటి ప్రాధాన్యత అంశంపై అధికారులు ప్రత్యేకశ్రద్ధ పెట్టి నివేదికలను సిద్ధం చేయాలన్నారు. గత ఆరు మాసాల నుండి ఇప్పటివరకు నివేదికలను పూర్తిగా పరిశీలించిన తరువాత నివేదికలను సిద్ధం చేయాలన్నారు. విద్యారంగానికి సంబంధించి బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని, బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్పించాలని, బడి బయట ఉన్న పిల్లలలో ఎంతమందిని పాఠశాలల్లో చేర్చిన పూర్తి వివరాలను సిద్ధం చేయాలన్నారు. ఐదు సంవత్సరాల నుండి18సంవత్సరాల బాలబాలికల వివరాలను చైల్డ్ ఇన్ఫో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని గ్రాస్ ఎన్రోల్మెంట్ నిష్పత్తి 100శాతం జరగాలని ఇందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. గర్భవతులు, బాలింతలు, కౌమార దశ బాలికలలో రక్త హీనత నివారణకు తీసుకున్న చర్యల ఫలితంగా ఎంత మంది గర్భవతులు, బాలింతలు, కౌమారదశ బాలికల్లో రక్తహీనత తగ్గిన వివరాలతో కూడిన నివేదిక సిద్ధం చేయడంలో క్షేత్రస్థాయిలో వైద్య ఆరోగ్య శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో పని చేయాలని ఈ నివేదిక ఆధారంగా తీసుకోవలసిన చర్యలపై సమీక్షించవచ్చు అన్నారు. ఈసమావేశంలో డిఆర్ఓ ఎన్.రాజశేఖర్, జెడ్‌పిసిఈఓ ప్రభాకర్ రెడ్డి, డీఈఓ విజయేంద్రరావు, సమగ్రశిక్ష ఎపిసి వెంకట రమణారెడ్డి, మెప్మా పిడి రాధమ్మ, డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ప్రభావతీ, డిసిహెచ్ఎస్ డాక్టర్ నాయక్, డిపిఓ లక్ష్మీ, డిఎల్‌డిఓ రవికుమార్, అధికారులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలను పరిష్కరించాలి: సిపిఎం

తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి- నగరి: మండలంలోని ప్రజాసమస్యలు పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఏఎస్.పెరుమాళ్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజాసమస్యలు పట్టించుకోకుండా పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. మోడీ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చి ప్రజల పైన పన్నులు, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ చార్జీలు, కరెంట్ చార్జీలు, నిత్యావసరస్తుల ధరలతో ప్రజలపై పెను భారాల మోపుతూ ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నగరి నియోజకవర్గంలోని ప్రజాసమస్యలపై ఇక్కడున్న స్థానిక ఎమ్మెల్యే, మంత్రి రోజా స్పందించి వారి సమస్యలు పరిష్కరించడానికి కషి చేయాలన్నారు. నగరి మున్సిపాలిటీ, రూరల్ నివసిస్తున్న ఎస్టీలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎలక్ట్రిసిటీ డ్యూటీ చార్జెస్, కెపాసిటర్ చార్జెస్, ఇందనపు సర్దుబాటు చార్జీలు అంటూ దాదాపు ఏడు రకాల అదనపు చార్జీలను వినియోగదారుల మీద మోపిందని వాపోయారు. మరమగ్గ కార్మికులకు దాదాపు రూ.1500లు రూపాయల నుంచి రూ.4500ల మేరకు విద్యుత్ చార్జీలను కట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని, మరమగ్గ కార్మికులు తమ మగ్గాలను అమ్మేసి పక్క రాష్ట్రాల్లోకెళ్లి వలస కార్మికులుగాను, లిఫ్ట్ ఆపరేటర్లు గాను, సెక్యూరిటీ గార్లుగాను, ఆఖరికి హోటల్లో క్లీనర్లుగాను పనిచేసుకునే దుర్భర పరిస్థితి నెలకొందని అన్నారు. ఒప్పందం ప్రకారం కూలి రేట్లు అమల్లోకి రాలేదని, కావున తహశీల్దార్ దీనిపై చర్యలు తీసుకొని మరోసారి చర్చలు జరిపి వెంటనే పెంచిన కూలీరేట్లను అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. తహశీల్దార్ స్పందించి పైసమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు షణ్ముగం, మోహన్, మురుగేషన్, అయ్యప్ప, కేవీపీఎస్ నాయకులు మైలుస్వామి, తంగరాజు తదితరులు పాల్గొన్నారు.

వృత్తిదార్లకు బ్యాంకు రుణాలు

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన కార్యక్రమం కింద వివిధ వత్తులు చేసుకునే వారికి శిక్షణ ఇవ్వడంతో పాటు వారు తమ వత్తులను అభివద్ధి చేసుకోవడానికి బ్యాంకు రుణాలను కూడా ఇప్పించడం జరుగుతుందని పలువురు దరఖాస్తు చేసుకునేలా చూడాలని ఇంచార్జ్ కలెక్టర్ శ్రీనివాసులు అన్నారు. జాయింట్ కలెక్టర్ తొలుత సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ఈసందర్భంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ వడ్రంగి, పడవలు తయారు చేసేవారు, కుమ్మరి పనిచేసేవారు, పనిముట్లు తయారు చేసేవారు, తాళాలు బాగు చేసేవారు, శిల్పులు, వెండి బంగారం పనిచేసే వారు, కమ్మరి, చెప్పులు కుట్టేవారు, తాపీ మేస్త్రీలు, బుట్టలు తయారు చేసేవారు, బొమ్మలు తయారు చేసేవారు, బార్బర్, పువ్వులదండలు తయారు చేసేవారు, బట్టలు కుట్టేవారు, చాకలి, చేపల వలలు తయారు చేసేవారు ఈ కార్యక్రమానికి అర్హులు అని తెలపారు. 18 సంవత్సరాలు పైబడి పూర్వీకుల నుంచి కుటుంబ వత్తిగా హస్తకారులు విశ్వకర్మ యోజన పథకానికి నమోదు చేసుకునేందుకు అర్హులని తెలిపారు. ఒక్కో కుటుంబానికి ఒకరు మాత్రమే అర్హులు అని అయితే ప్రభుత్వ ఉద్యోగులున్న కుటుంబాలకు ఈ పథకం వర్తించదని, రిజిస్ట్రేషన్ చేసుకున్న వారి వ్యాపారాభివద్ధికి శిక్షణతో పాటు శిక్షణాకాలంలో రూ.500 రూపాయలు ఇన్సెంటివ్ కూడా ఇవ్వడం జరుగుతుందని, 15 రోజుల శిక్షణ ఉంటుందని వీటితో పాటు రూ.15వేల విలువ చేసే పనిముట్లు కూడా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ పథకం ద్వారా వివిధ రకాల వత్తుల వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ తెలిపారు. కస్టమర్ సర్వీస్ సెంటర్, స్కిల్ డెవలప్మెంట్ పరిధిలో కూడా శిక్షణ ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో చైర్మన్‌గా జిల్లా కలెక్టర్, కన్వీనర్‌గా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్, మున్సిపల్ కమిషనర్, పిడి డిఆర్డిఏ, మెప్మా, స్కిల్ డెవలప్మెంట్ అధికారులు, ఎల్‌డిఎం వ్యవహరిస్తారని తెలిపారు. సమావేశంలో డిఆర్ఓఎన్. రాజశేఖర్, జడ్పీ సీఈ ఓ ప్రభాకర్ రెడ్డి, పరిశ్రమలశాఖ జిఎం ప్రభాకర్, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ రాధాకష్ణ, ఎల్డిఎం హరీష్, జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్ర రావు, సమగ్ర శిక్ష ఎపిసి వెంకట రమణరెడ్డి, డిఆర్‌డిఏ, మెప్మా, డ్వామా పిడిలు, తులసి, రాధమ్మ, గంగా భవాని, డిపిఓ లక్ష్మి, డెవలప్మెంట్ అధికారి గుణశేఖర్ రెడ్డి, డిఎల్‌డిఓ రవికుమార్, స్కిల్ డెవలప్మెంట్ అధికారి గుణశేఖర్ రెడ్డి, డిపిఆర్‌సి షన్ముగరామ్, ఎడి సర్వే గౌస్‌బాషా, జిల్లా నోడల్ అధికారి బికే దామోదర రెడ్డి పాల్గొన్నారు.

విజ్ఞానానికి మారు పేరు 'గురువు': ఎంపి

గురుపూజోత్సవ సభలో మాట్లాడుతున్న ఎంపీ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: విజ్ఞానానికి మారుపేరు గురువు అని, మాజీ భారత రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణ గురువుగా విద్యాభివద్ధికి చేసిన సేవలు ఆదర్శనీయమని, ఆయన జన్మదినం సందర్భంగా గురుపూజోత్సవంగా జరుపుకుంటున్నామని చిత్తూరు ఎంపి ఎన్.రెడ్డెప్ప తెలిపారు. మంగళవారం జెడ్పి సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష శాఖలు సంయుక్తంగా జిల్లాస్థాయి గురుపూజోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిత్తూరు ఎంపి, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, నగర మేయర్ అముద, జెడ్పి వైస్‌ఛైర్మన్ రమ్య, జెడ్పి స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ భారతి, జెడ్పి సీఈఓ ప్రభాకర్ రెడ్డి, డీఈఓ విజయేంద్రరావు, సమగ్రశిక్ష ఏపిసి వెంకట్రమణారెడ్డి, చిత్తూరు డివైఈఓ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, సంబంధింత అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎంపి మాట్లాడుతూ గురువులు తమ కన్న బిడ్డల కంటే మిన్నగా తమ వద్ద విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను ఆదరిస్తారని తెలిపారు. గురువులు విద్యాబోధనతో తమ విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపుతారనే నమ్మకంతో తల్లిదండ్రులు వారి పిల్లలను బడికి పంపుతారని, గురువులు చేసిన త్యాగానికి, సేవలను సమాజం ఎప్పుడూ గుర్తు పెట్టుకుంటుందని తెలిపారు. నాడు గురువులు నేర్పిన విద్య కారణంగా విద్యార్థులు నేడు సమాజంలో ఐఏఎస్, ఐపిఎస్, ఇంజినీర్లు, డాక్టర్లు, రాజకీయ నాయకులుగా ఎదుగుతున్నారని తెలిపారు. ఉపాధ్యాయులు తమ విద్యా బోధనతో సమాజంలో మార్పు తెచ్చి సమసమాజ స్థాపనకు కంకణబద్ధులు కావాలని తెలిపారు. ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివద్ధికి అవసరమైన వినూత్నమైన ప్రణాళికలను రూపొందించడంలో భాగంగా పాఠశాలలు, కళాశాలలో మౌలికవసతులు కల్పిస్తున్నదని, విద్యార్థుల తల్లిదండ్రులకు విద్య భారం కాకూడదని ప్రభుత్వం అనేక విద్యాభివద్ధి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నదని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నారని, గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులందరికీ వందనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 62మంది ఉత్తమ హెచ్ఎంలు, ఉపాధ్యాయులకు ఎంపి, ఇంచార్జ్ కలెక్టర్, ఇతర ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా మెమెంటోలు, ప్రశంసా పత్రం, శాలువాతో సత్కరించి సన్మానించారు.

విద్యా సంస్థల్లో ఘనంగా గురుపూజోత్సవం

చిత్తూరుఅర్బన్: స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ నేతృత్వంలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యాక్రమంలో జిల్లా కలెక్టర్, ఎంపి రెడ్డి, జెడ్పి ఛైర్మెన్, సిఈఒ, సర్వశిక్షా అభియాన్ పీఒ ముఖ్య అతిథులుగా పాల్గొన్ని ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. స్థానిక సంతపేట నాగాలమ్మ గుడివద్ద ఉన్న బృందావనం ఇంగ్లీష్ మీడియం పాఠశాల్లో గురుపూజోత్సవ కార్యక్రమం కరెస్పాండెంట్ శైలజకుమారి నేతృత్వంలో ఘనంగా నిర్వహించి ఉపాధ్యాయులను సన్మానించారు. స్థానిక రామ్‌నగర్ కాలని శ్రీ కృష్ణదేవరాయల వీధిలోని హార్వార్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ భాస్కర్ విద్యార్థులకు సాంప్రదాయాలు, గురుపూజోత్సవ ప్రాధాన్యతను వివరించారు. గిరింపేట దేవి ఇంగ్లీష్ మీడియం పాఠశాల్లో మంగళవారం ఘనంగా గురుపూజోత్సవాన్ని నిర్వహించారు. కరెస్పాండెంట్ ప్రసాద్ ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. విజయం విద్యాసంస్థలో గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని కరెస్పాండెంట్ తేజోమూర్తి, ఉపాధ్యాయులు, ఇండియన్ రెడ్‌క్రాస్ నేతృత్వంలో రక్తదానం చేశారు. రెడ్‌క్రాస్ కార్యదర్శి రఘుపతి, ఎన్‌టిఆర్ ట్రస్టు ప్రతినిధి రవికుమార్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. గురుపూజోత్సవం రోజున మధ్యాహ్న భోజనంలో పురుగులున్నాయంటూ జీడినెల్లూరు మండలం ఎస్ఎస్ కోండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మధ్యాహ్న భోజనం బాగా చేసి పెట్టాలని, అన్న పురుగులోస్తున్నాయంటూ రహదారిపై భైటాయించి కాళీ పేట్లతో ఆందోళన చేశారు. స్థానిక కూరగాలయ మార్కెట్ వద్ద ఉన్న జైహింద్ ప్రభుత్వ పాఠశాల్లో గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించారు. పాఠశాల హెడ్‌మిస్ కల్పన, హెచ్ఎంలు ముక్తార్ అహ్మద్, బాలసుబ్రమణ్యం ఉపాధ్యాయులు మాధవి, చంద్ర, మహబూబ్ బాషా, సరిత పాల్గొన్నారు.

కుప్పం: కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో బిసిఎన్ విద్యాసంస్థల అధినేత బిసి.నాగరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జాతీయస్థాయి అధ్యాపకుల వత్తి నైపుణ్య అభివద్ధి కార్యక్రమంలో పాల్గొని ప్రశంసాపత్రాలు స్వీకరించిన అధ్యాపకులను సన్మానించడం జరిగింది. కళాశాల వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్.సునీల్, ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.భాస్కరన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాలసముద్రం: స్థానిక ఎంఆర్సీ కార్యాలయంలో మంగళవారం మండల విద్యాశాఖ అధికారి పి.రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రేమ్‌రాజ్‌కుమార్, ఎంఈవో 2 గిరిజ, విశ్రాంత ఉపాధ్యాయులు స్వామిరాజు, రాష్ట్ర ఎస్టియు కౌన్సిలర్ టి.ఏయుమలై, మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నగరి: అజ్ఞానాంధకారాన్ని పారద్రోలేవారే ఉపాధ్యాయులని ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్ అన్నారు. ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రాంగణంలోని సర్వేపల్లి విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు.

యాదమరి: మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరి రాజారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాశిరాల ఉన్నత పాఠశాల నుంచి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన కష్ణరెడ్డి, గుణశేఖర్, హిమబిందు, మండలంలో 12మంది ఉత్తమ ఉపాధ్యాయులు లతారమణి, శివశంకర్, మణిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఎంఎస్.శేఖర్, కాంచన, జానకి, గౌరి, సుశీల, ఉమ, రమేష్ సర్దార్‌లను మండల విద్యాశాఖ అధికారులు రుక్మిణి, హెచ్ఎల్ఎన్.ప్రసాద్ అధ్వర్యంలో ఘనంగా సన్మానించి సత్కారించడం జరిగింది.

బైరెడ్డిపల్లి: స్థానిక రాయల్ మహల్ కల్యాణ మండపంలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎంపిపి రెడ్డెప్ప, జెడ్‌పిటిసి కేశవులు, ఎంఈవో సాయిలీలా ఉత్తమ ఉపాధ్యాయులు ఎంపికైన వారిని సన్మానించారు. కృష్ణయ్య, సెల్వి, ఎం.కుమార్‌రెడ్డి, సుమతి, పి.పార్థసారధి, పి.ద్వారకనాథ్, కెజె.ప్రవీణ్, ఎన్.శశికుమార్, పి.శివప్రసాద్, జివెంకటేష్, వి.పురంధర్‌లను మండలం నుంచి ఉత్తం ఉపాధ్యాయులు ఎంపికయ్యారని వీరిని ఘనంగా సత్కరించారు.

వికోట: ఉపాధ్యాయ వృత్తి నుంచి భారతదేశ అత్యున్నత రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన సర్వేపల్లి రాధాకష్ణన్ సమాజంలో అన్ని వర్గాలకు ఆదర్శప్రాయులని ఎంఈఓ చంద్రశేఖర్ కొనియాడారు. మండల కేంద్రమైన వీకోటలోని తెలుగు ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి 2 మురుగేష్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గంగవరం: మండలంలోని అన్ని పాఠశాలలో మంగళవారం గురుపూజోత్సవం సందర్భంగా కీళ్లపట్ల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు తులసీ నాయుడు సర్వేపల్లి రాధాకష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. అలాగే మండలం కల్లుపల్లి ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఏ.దయానందం, పొన్నం అక్కనపల్లి పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఎస్ శశికళ ఉపాధ్యాయులను దశ్యాలతో సత్కరించి కొనియాడారు.

ఎస్ఆర్‌పురం: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాథమికోన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాలలలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా వ్యాసరచన పోటీలు ఆటల పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.

సోమల: మండలం మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు గ్రామంలోని సాయిచరణ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ (భారతి విద్యా మందిర్)లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మహమ్మద్ అంజాద్, సిబ్బంది సర్వేపల్లి రాధాకష్ణ చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర నాయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణ చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. అనంతరం మేనేజింగ్ డైరెక్టర్ ఎఫ్‌బిఎస్ఎల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ప్రెసిడెంట్ ఏసిటిఎస్ దశరధ రామరెడ్డిలు విద్యార్థుల సౌకర్యార్థం రెండు కంప్యూటర్లు, ఒక ప్రింటర్ బహుకరించారు.

గురువును మించిన దైవం లేదు: మంత్రి ఆర్కేరోజా

నగరి: గురువును మించిన దైవం లేదు.. గురువులు వేసిన పునాది ద్వారానే విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని రాష్ట్ర మంత్రి ఆర్కేరోజా అన్నారు. పట్టణ పరిధిలోని కస్తూరి కళ్యాణ మండపంలో మంగళవారం మండలస్థాయి ఉపాధ్యాయులు ఎంఈవో శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించిన గురుపూజోత్సవంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా 15మందికి జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను అందజేశారు. ఐదుగురు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులను, విశ్రాంత ఉపాధ్యాయులను సత్కరించారు. మున్సిపల్ చైర్మన్ పీజీ.నీలమేఘం, ఎంపీపీ భార్గవి, తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవో లీలామ్యాధవి, ఎంఈవో నమశ్శివాయం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నగరిలో..

పలమనేరు: ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు పి.లీలారాణి, బాలసుందరం ఆధ్వర్యంలో పట్టణంలోని లయన్స్ క్లబ్‌లో ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులు అవార్డు వచ్చిన మండల ఎంపిపి ఎస్.సాకేవూరు విజయలక్ష్మిని సన్మానించారు.,

గంగాధర నెల్లూరు: మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్‌లో ఎంపీపీ అనిత ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు దినోత్సవం ఘనంగా జరిగింది. ఆట పోటీలు నిర్వహించి ప్రథమ ద్వితీయ బహుమతులు ఎంఈఓ ఆంజనేయుల శెట్టి అందజేశారు. జడ్పిటిసి లక్ష్మీ ప్రియ దామోదరం, ఎంపీడీవో శ్రీదేవి, వైస్ ఎంపీపీ హరిబాబు పాల్గొన్నారు.

వెదురుకుప్పం: మండలం దేవళంపేట ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుని లీలావతి మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ శ్రీనివాసుల, ఎంపీ రెడ్డప్ప చేతులమీదుగా ఉత్తమ ఉపాధ్యాయుని పురస్కారం అందుకున్నారు.

బంగారుపాళ్యం: మార్గదర్శకులు గురువులే అని పూతలపట్టు ఎమ్మెల్యే ఎమ్మెస్.బాబు అన్నారు. మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు 16 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు దశ్యాలవులతో సన్మానించి మెమెంటోళ్లు బహుకరించారు. ఎంఈఓ-2 రమేష్, సుబ్రమణ, సిఆర్పిలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పలమనేరు: సమాజాన్ని మార్చగల శక్తి గురువుకు మాత్రమే ఉంటుందని తెలుగు సాహిత్య సాంస్కతిక సమితి అధ్యక్షులు పి. తులసినాథం నాయుడు అన్నారు. మంగళవారం కళామందిరంలో గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలతో సత్కరించారు.

శాంతిపురం: నోబెల్ స్కూల్ కరస్పాండెంట్ సురేష్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీకష్ణాష్టమి సందర్భంగా ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ నాగలక్ష్మి, అధ్యాపక బందం, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్వేటినగరం: మంగళవారం ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కేఎం.పురం ఉన్నత పాఠశాలలో సర్పంచ్ వెంకటేష్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఎంపీపీ లతబాలాజీ సన్మానించారు. ఆ పాఠశాల హెచ్ఎం సునిత, సైన్సు ఉపాధ్యాయుడు గుర్రప్ప పాల్గొన్నారు. అలాగే మండలంలోని కత్తెరపల్లి, పాదిరికుప్పం, ఆర్కేఎస్సార్, కార్వేటినగరం బాలికల ఉన్నత పాఠశాల, డైట్, ప్రభుత్వ డిగ్రీకళాశాల, ఆర్కేఎస్సార్ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.

కుప్పంలో..



పురుగులన్నం ఎలా తినాలి..?

ఉపాధ్యాయుల దినోత్సవం రోజున రోడ్డెక్కిన విద్యార్థులు

గంగాధర నెల్లూరు: ప్రతి రోజూ స్కూల్లో మధ్యాహ్నం భోజనంలో పురుగులు ఉన్న అన్నం పెడుతున్నారని ఎలా తినాలని స్కూల్ విద్యార్థులు రోడ్డుపై ధర్నాకు దిగారు. మండలంలోని వింజం పంచాయతీ సిద్ధేశ్వరకొండ (మేనాటంపల్లి) హైస్కూల్లో చదివే విద్యార్థులు మంగళవారం మధ్యాహ్నం సిద్దేశ్వరకొండ నడిరోడ్డుపై ఆందోళనకు దిగారు. మాట్లాడుతూ తినే భోజనంలో పురుగులు ఉంటున్నాయని ఎన్నిసార్లు చెప్పినా టీచర్లు, హెచ్ఎం పట్టించుకోలేదని వాపోయారు. పురుగులున్న అన్నం వద్దు అని మంచి అన్నం కావాలంటూ నినాదాలు చేశారు. ఈ సమస్యపై అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.

ఖాళీ పేట్లతో రోడ్డుపై విద్యార్థుల ధర్నా

ఉత్తమ ఉపాధ్యాయుడిగా షబీర్

చిత్తూరుఅర్బన్: విద్యాశాఖ మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ సభలో యాదమరి మండలం ఒరిగిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఫిజికల్ సైన్సు ఉపాధ్యాయులు షబీర్ ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డును జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్, జెడ్‌పి ఛైర్మెన్ శ్రీనివాసులు చేతుల మీదుగా అందుకున్నారు. తనకు అవార్డు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

ఉత్తమ ఉపాధ్యాయులుగా గిరిబాబు

కార్వేటినగరం: జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా గిరిబాబు జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శ్రీనివాసులు చేతుల మీదుగా అవార్డు అందుకోవడం అభినందనీమని మండల విద్యాశాఖ అధికారి విజయకుమార్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని గంగమాంబాపురం. ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన గిరిబాబును ఎంపీపీ లతబాలాజీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సర్పంచ్ ధనంజయవర్మ, ఎంపీడీవో మోహన మురళీ ఎంఈవో(2) మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

విశ్రాంత ఉపాధ్యాయులకు సన్మానం

సోమల: మండల కేంద్రమైన సదుం అభివద్ధి కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పలువురు విశ్రాంత ఉపాధ్యాయులను మండల ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. జడ్పీ మాజీ వైస్ చైర్మన్ పెద్దిరెడ్డి విశ్రాంత ఉపాధ్యాయులను దుశ్యాలతో సన్మానించారు. ఎంపీపీ ఎల్లప్ప, ఎంఈఓ శ్రీరాములు, ఎస్ టి యు స్టేట్ కౌన్సిలర్ మోహన్‌రెడ్డి, మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రూ.25 లక్షలతో మినీ షాపింగ్ కాంప్లెక్స్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లా కేంద్రంలోని చిత్తూరు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (సిడిసిఎంఎస్) ప్రధాన కార్యాలయ ఆవరణలో రూ.25లక్షలు వెచ్చించి మినీ షాపింగ్ కాంప్లెక్స్‌ను నిర్మించనునట్లు సిడిసిఎంఎస్ చైర్‌పర్సన్ సామకోటి నాగలక్ష్మి సహదేవరెడ్డి వెల్లడించారు. ఈమేరకు ఆమె మంగళవారం స్థానిక సిడిసిఎంఎస్ కార్యాలయంలో జిల్లా సహకారాధికారి బ్రహ్మానంద రెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్లు మహమ్మద్ రఫీ, కిషోర్ కుమార్, సిడిసిఎంఎస్ బిజినెస్ మేనేజర్ శ్రీధర్ తదితరులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నాగలక్ష్మి మాట్లాడుతూ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీకి అనుబంధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆస్తుల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని గతంలోనే తమ పాలకమండలి తీర్మానం చేసిన విషయం తెలిసిందే అన్నారు. అందులో భాగంగా జిల్లా కేంద్రంలోని మార్కెటింగ్ సొసైటీ ప్రధాన కార్యాలయంలో లిక్విడ్ పెట్రోలియం గ్యాస్ (ఎల్పిజి) గోడౌన్, మీ-సేవా కేంద్రం, జనరిక్ మందుల షాపు, గిరిజన ఉత్పత్తుల విక్రయ కేంద్రంకు సరిపడా షాంపింగ్ కాంప్లెక్స్‌తో పాటు, సిడిసిఎంఎస్ నిధులతో చిత్తూరు - తిరుపతి జాతీయ రహదారిలో పెట్రోల్ బంకు నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించి మీ - సేవా కేంద్రం, గిరిజన ఉత్పత్తుల విక్రయ కార్యాలయం, జనరిక్ మందుల విక్రయషాపుల నిర్మాణానికి పాలకమండలి ఆమోదం తెలుపడంతోపాటు నిధులను సైతం కేటాయించడం జరిగిందన్నారు. వారంరోజుల్లో మినీషాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. అయితే ఎల్పిజి గోడౌన్, పెట్రోల్ బంక్ ఏర్పాటుకు సంబంధించి త్వరలోనే అనుమతులు లభిస్తాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అదే విధంగా జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉన్న సిడిసిఎంఎస్ స్థలాల్లో ఏటీఎం ఏర్పాటుతో పాటు ఇతర వాణిజ్య సముదాయాలను నిర్మిస్తామని చైర్‌పర్సన్ తెలిపారు. అనంతరం మినీ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని పరిశీలించారు. సమావేశంలో సిడిసిఎంఎస్ క్యాషియర్ బాలాజీ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాగలక్ష్మి

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కార్వేటినగరంలో వైద్య సిబ్బందికి సూచనలిస్తున్న రవిరాజు

ప్రజాశక్తి- కార్వేటినగరం: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్ రవి అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పీహెచ్సీలో ఏర్పాటు చేసిన ఆశావర్కర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలన్ని దష్టిలో ఉంచుకుని ఆశావర్కర్లు, వైద్యసిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తం చేయాలని ఆదేశించారు. అలాగే గర్భవతుల నమోదు, పిల్లలకు టీకాలు వందశాతం పూర్తి చేయాలని, మిషన్ ఇంద్ర ధనస్సు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో రికార్డులను పరిశీలించారు. డాక్టర్ గోపినాథ్, డాక్టర్ హేమశ్రీ, ఆరోగ్య సిబ్బంది. ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

యాదమరి: ప్రభుత్వం సూచించే ప్రతి కార్యక్రమాన్ని ఆశ యాప్‌లో నమోదు చేయాలని, ఆశ యాప్‌ను కార్యకర్తలు రోజూ ఓపెన్ చేసి మీరు అందించే సర్వీసులను అందులో పొందుపరచాలని యాదమరి వైద్యాధికారి డాక్టర్ అనిల్‌కుమార్ నాయక్ సూచించారు. మంగళవారం యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తల నెలవారి సమావేశం సిహెచ్ఓ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసమావేశంలో డాక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సూచించే ప్రతి కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాల్సి ఉందన్నారు. వర్షాకాలం ప్రారంభమైన దష్ట్యా ప్రజలకు అంటువ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్ఆర్ పురం: మండల కేంద్రమైన ఎస్ఆర్ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆరిమాకులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా వర్కర్లకు ఆశ డే సందర్భంగా డాక్టర్ పల్లవి, డాక్టర్ సందీప్ రాజ్ ఆధ్వర్యంలో జిల్లా ఇమ్యునిజేషన్ ఆఫీసర్ డాక్టర్ రవి రాజా సమావేశం ను నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ రవి రాజా మాట్లాడుతూ... బీపీ, షుగర్ వంటి ఎన్‌సిడి సర్వే, లెప్రసీ క్యాంప్ సర్వే, రక్తహీనతపై అవగాహన కల్పించారు. డాక్టర్ బాల సుబ్రహ్మణ్యం రెడ్డి, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

సోమల: వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండే విధంగా క్షేత్రస్థాయిలో వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు చర్యలు తీసుకోవాలని వైద్యాధికారిని విజయలక్ష్మి కోరారు. మంగళవారం ఆశాడే సందర్భంగా కందూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలు వైద్యసిబ్బందితో సమావేశం నిర్వహించారు. చిన్నపిల్లలకు వ్యాధినిరోధక టీకాలను ఎప్పటికప్పుడు అందజేయాలని, ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో వైద్యాధికారిని నీలిమ, ఎంపిహెచ్ఈఓ కుమార వెంకటేశ్వర్లు, పిహెచ్ఎన్ రహిమ, సూపర్వైజర్ ప్రమీల, ఎమ్మెల్యే హెచ్‌పిలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

యాదమరిలో వైద్య సిబ్బందికి సూచనలిస్తున్న డాక్టర్ అనిల్ కుమార్ నాయక్

ప్రజా సమస్యలపై స్పందించండి

అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే ఎంఎస్ బాబు

ప్రజాశక్తి- యాదమరి: ప్రజాసమస్యలపై వెంటనే స్పందించండి అని పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే ఎమ్మెస్.బాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం మాదిరెడ్డిపల్లి గ్రామసచివాలయం పరిధిలోని బట్టి కామాక్షిపురం, ఎంవై.కాలనీ, కొండకింద ఇండ్లు గ్రామాల్లో గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమపథకాల అమలు ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డికే సాధ్యమని తెలిపారు. మాదిరెడ్డిపల్లి గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే వారి కుటుంబానికి ప్రభుత్వపరంగా అందుతున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని విచారించారు. గ్రామంలో ఎమ్మెల్యే నిధులతో సిమెంట్ రోడ్లు పూర్తిస్థాయిలో వేయడం జరిగిందని తెలిపారు. సచివాలయ సిబ్బంది క్షేత్రస్థాయిలో వెళ్లి అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని, ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సంక్షేమ పథకాలు అమలు, క్షేత్రస్థాయిలో వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది సక్రమంగా అమలయ్యే విధంగా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బి.ధనుంజయ రెడ్డి, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు సురేష్ బాబు, తహాశీల్దార్ హనుమంతు, ఎంపీడీవో శివరాజ్, యాదమరి ఎస్సై సుమన్, హౌసింగ్ ఏఈ బాపిరాజు పంచాయతీరాజ్, ఇరిగేషన్ నవీన్, ఏపీఎం కల్పలత రెడ్డి, ఏపీవో బాల, తదితరులు పాల్గొన్నారు.

మండల సర్పంచుల సంఘ అధ్యక్షులుగా సుబ్రహ్మణ్యం



ప్రజాశక్తి- బంగారుపాళ్యం: మండల సర్పంచుల సంఘ అధ్యక్షులుగా వెలుతురు చేను సర్పంచ్ సుబ్రహ్మణ్యం ఎంపిక చేసినట్టు పూతలపట్టు శాసనసభ్యులు ఎమ్మెస్ బాబు తెలిపారు. మంగళవారం మండల కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయనను ఎంపిక చేసినట్టు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని సర్పంచులతో ఏకమై సర్పంచుల నిధులు, విధులపై పరిశీలించి పంచాయతీల అభివద్ధి కోసం పనులు చేయాలన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పి.రామచంద్రారెడ్డి, ఎంపీపీ అమరావతి, జడ్పిటిసి సోమశేఖర్, వైస్‌ఎంపీపీ శిరీష్ రెడ్డి, సర్పంచ్ శ్రీహరి, ఎంపిటిసి శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే వెంకటే గౌడ

ప్రజాశక్తి- పలమనేరు: అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని పలమనేరు శాసనసభ్యులు ఎన్. వెంకటే గౌడ తెలిపారు. మంగళవారం రూరల్ మండలంలోని కొలమాసనపల్లి గ్రామ పంచాయతీ కల్లాడు సచివాలయం పరిధిలో గొల్లపల్లి, గుండ్లపల్లి, శ్రీ రంగరాజు పురం, అయ్యంరెడ్డిపల్లి, కొత్రమాకులపల్లిలో రెండవ రోజు గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజాసమస్యలు పరిష్కరించేందుకు కషి చేస్తామని, తమ దష్టికి తీసుకురావాలని కోరారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలని కోరారు. ఎంపీపీ రోజా, జడ్పిటిసి మల్లిక రంగనాథం, రూరల్ మండలం కన్వీనర్ బాలాజీ నాయుడు, ఏరియా ఆసుపత్రి అభివద్ధి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు విశ్వనాథరెడ్డి, సింగల్ విండో చైర్మన్ రాజారెడ్డి, జెసిఎస్ కన్వీనర్ తిరుమలేష్, వైస్ ఎంపీపీ గజేంద్ర, కొలమాసనపల్లి సర్పంచ్ గోవిందస్వామి, ఎంపీటీసీ శ్రీనివాసులు పాల్గొన్నారు.

నూతన పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి- కార్వేటినగరం: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తమకు వధ్యాప పింఛన్ ఇచ్చి ఆదుకుంటున్నారని పింఛనుదారులు దేశమ్మ అన్నారు. మంగళవారం గోపిశెట్టిపల్లె సచివాలయంలో ఎంపీపీ లతబాలాజీ ఆధ్వర్యంలో కొత్తగా పింఛన్ మంజూరైన వారికి పింఛన్ అందించారు. కార్యక్రమంలో ఎంపిటిసి మురాగయ్య, సర్పంచ్ ధనశేఖర్ వర్మ, వైసిపి నాయకులు ఈవి.చందు, జేజేలు రెడ్డి, అంకయ్య, మణి తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయిలో పేరు తెచ్చుకోవాలి

వెలుగు డిపిఎం వెంకటేష్

ప్రజాశక్తి- శాంతిపురం: మండల, గ్రామ సమాఖ్యల ద్వారా పొదుపు సంఘాలను బలోపేతం చేసే దిశగా శాంతిపురం మండలాన్ని జాతీయస్థాయిలో నిలిపేందుకు సంఘమిత్రలు కషి చేయాలని వెలుగు శాఖ డిపిఎం వెంకటేష్ అన్నారు. ఎన్ఆర్ఎల్ఎం నేషనల్ రూరల్ లైవ్ హెడ్ మిషన్) ద్వారా శాంతిపురం మండలం ఇప్పటికే జాతీయస్థాయిలో పేరు తెచ్చుకుందని తెలిపారు. జిల్లాలోని 31 మండలాలలో కుప్పం, శాంతిపురం, మండలాలను పైలెట్ ప్రాజెక్టుగా కేంద్రప్రభుత్వం గుర్తించిందని ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయిలో ప్రస్తుతం మహిళా సమాఖ్యలు పనితీరుకు గ్రేడింగ్ జరుగుతోందని అన్నారు. జాతీయ స్థాయి ఇప్పటికే గ్రేడింగ్ ఇవ్వడం జరిగిందని, గతంలో మండల సమాఖ్య గ్రామసమాఖ్య సంఘాలలో పొదుపు లీడర్ల రొటేషన్, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ఓబీసీ ల వారిగా రొటేషన్ జరిగితే ఈ గ్రేడింగ్ ద్వారా ఐదుకు ఐదు మార్కులు వేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పొదుపు సంఘాల ద్వారా తీసుకున్న అన్ని రకాల అప్పులు వాయిదాల ప్రకారం సక్రమంగా కట్టుకోవడం, వాటిని సరైన పద్ధతిలో జీవనోపాధికి ఉపయోగించి సుస్థిర ఆదాయాన్ని పొందేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా డిఎంజిలు శంకర్, మోహన్ బాబు, వెలుగుశాఖ ఏపిఎం గ్రీటా, సీసీలు కష్ణుడు, రామచంద్ర, భాగ్యలక్ష్మి, వెంకటస్వామి, గోపినాథ్, అకౌంటెంట్ యాస్మిన్ పాల్గొన్నారు.

ఆరేటమ్మ బ్రహ్మోత్సవాల్లో ఆర్కె రోజా

పుత్తూరు టౌన్ : ఆరేటమ్మ బ్రహ్మోత్సవాల్లో మంత్రి ఆర్కె రోజా మంగళవారం పాల్గొన్నారు. మంత్రి చేతుల మీదుగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరేటమ్మ ఆలయ ఛైర్మన్ మనోహర్‌రెడ్డి, సదాశివ ఆలయ ఛైర్మన్ కొడగంటి రమేష్‌బాబు, పుత్తూరు మున్సిపల్ ఛైర్మన్ ఎ.హరి పాల్గొన్నారు.

గంగజాతరకు అంకురార్పణ

ప్రజాశక్తి- నగరి : పట్టణపరిధిలో నిర్వహించనున్న గంగజాతరకు జాతర నిర్వాహకులు మంగళవారం అంకురార్పణ చేశారు. చావడి ప్రాంతంలో గంగమ్మను ఉంచే బండవద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి సామాలమ్మ ఆలయం వద్ద పూజలు చేసి గ్రామంలో చాటింపు వేయడంతో జాతర కార్యక్రమాలు ప్రారంభమైంది. నిర్వాహకులు నరసింహారెడ్డి, జ్యోతిరెడ్డి, ఆనం సురేష్, దయానిధి, కష్ణారెడ్డి, గుణశేఖర్, జ్యోతి నాయుడు, ఆర్.బాబు, రామమూర్తి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ధరలు తగ్గించాలని వినతి

కెవిబిపురం : నిత్యావసర ధరలు తగ్గించాలని తహాశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం మండల కార్యదర్శి నాగలాపురం నాగరాజు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. తహాశీల్దార్ శ్రీదేవికి వినతిపత్రం సమర్పించారు. మోటార్లకు మీటర్లు బిగించి రైతుల మెడకు ఉరితాళ్లు బిగిస్తున్నారని నాయకులు మండిపడ్డారు.

మున్సిపల్ ఇంజనీర్‌గా గోమతి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు నగరపాలక సంస్థ ఎంఈ (మున్సిపల్ ఇంజనీర్)గా టీవీ గోమతి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. తిరుపతి నగరపాలక సంస్థలో డీఈఈగా పనిచేస్తూ ఉద్యోగ్యోన్నతిపై చిత్తూరు నగరపాలక సంస్థ ఎంఈగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఎంఈ మంగళవారం నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ, మేయర్ ఎస్.అముదలను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించారు.

పోషకాహారంతో ఆరోగ్యం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండాలని నగర మేయర్ ఎస్.అముద చెప్పారు. నగరపాలక పరిధిలోని 39వ డివిజన్ పిహెచ్ వాడలోని 1,2 అంగన్వాడీ కేంద్రాల్లో మంగళవారం పోషన్ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేయర్ పాల్గొని మాట్లాడారు. గర్భిణీలు బాలింతలు ఆరోగ్యం విషయంలో ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలన్నారు. మహిళల ఆరోగ్యంపట్ల ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ పెడుతోందని, ఇందులో భాగంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు ప్రత్యేక పౌష్టికాహారాన్ని అందిస్తుందన్నారు. అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు గర్భిణీలు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణపోషణ కిట్లను పంపిణీ చేశారు. అనంతరం స్థానిక వార్డు సచివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతనంగా మంజూరైన పింఛన్లను పంపిణీ చేశారు. నగరపాలక , ఐసీడీఎస్ అధికారులు పాల్గొన్నారు.

పోషకాహారాన్ని పంపిణీ చేస్తున్న నగర మేయర్ అముద

ఇండియన్ ఆయిల్ ఆధ్వర్యంలో

మొక్కల పంపిణీ

ప్రజాశక్తి- యాదమరి: ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలకు ఐఓసీఎల్ ఆపరేషన్ అధికారి ఎం.ఆంజనేయులు పంపిణీ చేశారు. మంగళవారం పర్యావరణం పచ్చదనం పెంపొందించడంలో భాగంగా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మొక్కల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. అందులో భాగంగానే యాదమరి ఉన్నత పాఠశాల, కాశిరాల పాఠశాలలో పండ్ల మొక్కలు, మామిడి, కొబ్బరి, జామ, ఉసిరి, అల్లనేరేడి, మొక్కలను పాఠశాల ఉపాధ్యాయులకు అందించడం జరిగిందని తెలిపారు. చెట్ల పెంపకంతో వాతావరణ కాలుష్యాన్ని కొంతవరకు నివారించవచ్చుని తెలిపారు. ఇప్పటినుంచే విద్యార్థులు చెట్లసంరక్షణపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ఐఓసీఎల్ సేఫ్టీ ఆఫీసర్ అఖిలేష్, ఆపరేషన్ ఆఫీసర్ ఆంజనేయులు, యాదమరి హెచ్ఎం గిరి రాజారావు, కాశిరాల హెచ్ఎం లలిత ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'మహాశక్తి' కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి- శాంతిపురం: మండలంలోని చిన్నారిదొడ్డి పంచాయతీలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ప్రతి ఇంటికి వెళ్లి ఈసారి మేనిఫెస్టోలోని మహిళల కోసం ప్రవేశపెట్టిన మహాశక్తి కార్యక్రమం గురించి తెలియజేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ పలువురు నేతలు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మహిళలకు తొలి నుంచి ప్రధాన్యం కల్పిస్తూ ఉందని, డ్వాక్రా సంఘాలు పెట్టి ఆర్థిక అభివద్ధి దిశగా మహిళలు ముందుకు నడిపించడానికి చంద్రబాబు నాయుడు కషి చేశారని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, కార్యదర్శి పివి నాగరాజు, ఆర్ఎస్ మనీ, రుద్రప్ప, బసవరాజు చలపతి, జయరాం, రఘుపతి, శ్రీనివాసులు, శ్యామలమ్మ, అనసూయ, సుగుణమ్మ పాల్గొన్నారు.

పుంగనూరులో కృష్ణాష్టమి వేడుకలు..!

ప్రజాశక్తి- పుంగనూరు: పుంగనూరులోని భారత చైతన్య యువజన (బీసీవై) పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ నివాసం శ్రీసునంద నిలయంలో ఈ నెల 7వ తేదీ కష్ణాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చిన్నారులకు శ్రీకష్ణుడి వేషధారణ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పోటీల్లో విజేతలకు రూ.5లక్షల విలువైన బహుమతులు అందించడం జరుగుతుందని తెలిపారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ.1,11,116లు, ద్వితీయ బహుమతిగా రూ.51,116లు, తతీయ బహుమతిగా రూ.25,116లు అందజేయడంతో పాటు మరో 18 మందికి రూ.5,116లు చొప్పున ప్రత్యేక బహుమతులు అందిస్తామని తెలిపారు. అంతే కాకుండా పోటీలో పాల్గొన్న అందరికీ కామధేను స్మారక పురస్కారంతో సహా దవీకరణ పత్రం అందించడం జరుగుతుందని తెలియజేశారు.

దళితవాడలో దోమల నివారణకు చర్యలు

ప్రజాశక్తి- సోమల: మండల కేంద్రమైన సోమల పంచాయతీ దళితవాడలో దోమల నివారణ కోసం పంచాయతీ సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులచే పైరత్రం, మిలాథిన్ మందులను వీధులలో, గహాల ఆవరణలో పిచికారి చేసినట్టు పంచాయతీ కార్యదర్శి, విస్తరణ అధికారి సుధాకర్ కుమార్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం, సాయంత్రం వేళల్లో ఇంటిలో వేపాకు పొగ వేయడం, దోమతెరలు వాడడం వల్ల దోమలను నివారించి వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజేశ్వరి, సిహెచ్ఓ అమర్నాథ్, పంచాయతీ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

సీటు బెల్టుతో సురక్షిత ప్రయాణం

రేణిగుంట : సీటు బెల్ట్ ధరించి సురక్షితంగా ప్రయాణించాలని సీతాఫల్ టెక్నాలజీస్ సీఈఓ దుగసాని సతీష్ కుమార్ వాహనదారులను కోరారు. మంగళవారం కేఎల్ఎం సర్కిల్ వద్ద ప్రముఖ సాఫ్ట్వేర్ సంస్థ సీతాఫల్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో గాజులమండ్యం పోలీసులతో సంయుక్తంగా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లను ఉచితంగా అందజేస్తూ కారు వాహనదారులకు రోజా పువ్వులు అందించి సీటు బెల్టు ధరించాలని కోరుతూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గాజులమండ్యం సిఐ సుబ్బరాయుడు, ఎస్సై ధర్మారెడ్డి పాల్గొన్నారు.

డీఈవో వైఖరి దారుణం

ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘం నేతల ఆగ్రహం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయానికి వెళ్లిన తమను తోటి ఉపాధ్యాయుల ఎదుట ఎస్సీ,ఎస్టీ ఉద్యోగ సంఘ నాయకులను బయటికి వెళ్లమని చెప్పడం అత్యంత బాధాకరమని, తాము అవమానకంగా భావిస్తున్నామని మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వినాయకం డిఈఒ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 రోజులుగా డీఈవోకు మంత్రి ఇచ్చిన లెటర్‌ను అందించడానికి తిరుగుతున్నా ఆయన తీసుకోకపోవడం, కనీసం కలవకపోవడం దారుణమన్నారు. జిల్లా ఉప విద్యాశాఖ అధికారి కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ అవినీతి ఆరోపణలపై పలు ఉపాధ్యాయులు సంఘం దష్టికి తీసుకురాగా తాము జిల్లా విద్యాశాఖ అధికారి దష్టికి, కలెక్టర్ దష్టికి రెండు పర్యాయాలు, ఆర్జెడికి, జేడికి, కమిషనర్‌కి ప్రిన్సిపల్ సెక్రటరీకి, చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డికి వినతి పత్రాలు సమర్పించడం జరిగిందన్నారు. జూనియర్ అసిస్టెంట్‌పై విచారణ చేయమని కోరగా వారు స్పందించి ఆరు నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఎంక్వయిరీ వేయలేదని ఆరోపించారు. ఒక ఉపాధ్యాయుడు చిన్న పొరపాటు చేస్తే అప్పుడే ఎంక్వయిరీ చేసి అతన్ని సస్పెండ్ చేస్తున్నారని, కానీ ఇవి జిల్లా విద్యాశాఖకు వర్తించదా అని ప్రశ్నించారు. ఈవిషయంపై తాము జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ దష్టికి, చీఫ్ సెక్రటరీ జవహర్‌రెడ్డి దృష్టికి సంఘం పక్షాన తీసుకెళ్తామని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు సస్పెండ్ చేస్తామని బెదిరించడం చాలా బాధాకరమన్నారు. అలాగే త్వరలో డీఈఓ కార్యాలయం ముందు మహా ధర్నా నిర్వహిస్తామని, నిరాహార దీక్ష చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కె.వినాయకం, రాష్ట్ర ఉపాధ్యక్షులు అరుల్ మనీ, టి.చిన్నస్వామి, మురళి, భాస్కర్, ప్రభుకుమార్, షణ్ముగం, నాగరాజు, కుమార్ పాల్గొన్నారు.

'కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వలన అభివృద్ధి శూన్యం'

ప్రజాశక్తి- పలమనేరు: కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి వల్ల కానీ, రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం వల్ల కానీ అభివద్ధి ఏమాత్రం జరగలేదని, దేశం, రాష్ట్రం అభివద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని పలమనేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పార్థసారధి రెడ్డి తెలిపారు. పట్టణంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ డాక్టర్ నరసింహులు హాజరయ్యారు. ఈసందర్భంగా పార్థసారధి రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కషిచేయడానికి కమిటీలు వేస్తున్నట్లు తెలిపారు. పలమనేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గురుస్వామి, నాగరాజు, అనిల్ రవీంద్రనాథ్ రెడ్డి, శంకర్, రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైతుల కోసమే జాయింట్ సర్వే

నగరి ఆర్డీవో సజన

ప్రజాశక్తి- పాలసముద్రం: వ్యవసాయ రైతుల మేలు కోసం, ప్రభుత్వం భూములు ఆక్రమణకు గురికాకుండా ఉండటానికి జాయింట్ సర్వే చేస్తున్నట్లు నగిరి ఆర్డీవో సుజన పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని నరసింహపురం పంచాయతీ టీవీఎన్ఆర్ పురం గ్రామపరిసరాలలోని 154 ఎకరాల ప్రభుత్వ కాలువ పరంబోకు భూములలో పంచాయతీ వాసులు 125 ఎకరాలకు వ్యవసాయం చేసుకుంటూ అనుభవంలో కలిగి ఉన్నారని, ఈఅనుభవంలోని భూములపై హక్కు కల్పించాలంటూ గడపగడప మనప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ సీఎం నారాయణస్వామికి గ్రామస్తులు విన్నవించుకున్నారు. వీటిపై డిప్యూటీ సీఎం జిల్లా కలెక్టర్‌కు తెలపడంతో కలెక్టర్ నివేదికలు కోరారు. భూములు అన్యక్రాంత్రం కాకుండా ఇరిగేషన్ శాఖ, పంచాయతీ శాఖ రెవెన్యూశాఖ, జాయింట్ సర్వేచేసి జిల్లా కలెక్టర్‌కు వివరాలు అందిస్తున్నట్లు ఆర్డీవో సుజన తెలిపారు. అనంతరం ఆర్డీవో సుజన రైతులతో మాట్లాడి భూముల వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ బాబు, ఇరిగేషన్ ఎస్ఈ విజయ్‌కుమార్, పిఆర్ఈఈ చంద్రశేఖర్ రెడ్డి, డీఈ జయచంద్ర రెడ్డి, సర్వేయర్ కిరణ్, వీఆర్వో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు రూ.35 లక్షలు మంజూరు

ప్రజాశక్తి- సోమల: సోమల మండలం మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు గ్రామంలోని షాదీ మహల్‌లో అదనపు గదుల నిర్మాణం, జగనన్న లేఅవుట్ 3 కోసం రూ.35లక్షల నిధులు మంజూరైనట్లు సర్పంచ్ బాషా మసూద్ తెలిపారు. మంగళవారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ షాది మహల్ నందు అదనపు గదుల నిర్మాణం కోసం, జగనన్న లేఅవుట్ 3లో అభివద్ధి పనుల కోసం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రూ.35లక్షల నిధులను మంజూరు చేసినట్టు సర్పంచ్ తెలిపారు. నిధుల వ్యయం కోసం మంత్రి పిఏ.మురళీకష్ణ రెడ్డి, వైసిపి నాయకులు అగ్రహారం రాజారెడ్డి, మెకానిక్ బాష పరిశీలించారు.

ఆటోను ఢీకొన్న లారీ

ప్రజాశక్తి- వికోట: మండల పరిధిలోని కస్తూరి నగరం సమీపంలో జాతీయ రహదారిపై మంగళవారం లారీ పాల ఆటో ఢీకొన్న ప్రమాదంలో ఆటో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల కథనం మేర వివరాలు కస్తూరి నగరం సమీపంలో జాతీయ రహదారిపై ప్రమాదవశాత్తు లారీ పాల ఆటో ఢీకొన్నవి. ఈ ప్రమాదంలో తోటకనుమకు చెందిన ఆటో డ్రైవర్ హమీద్ రెండు కాళ్లు విరిగిపోవడంతో అతని పరిస్థితి విషమంగా మారింది. స్థానికులు గాయపడ్డ హమీద్‌ను చికిత్స నిమిత్తం వికోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం కుప్పంకు తరలించారు. ఈ మేరకు పోలీసులకు సమాచారం అందించారు.